


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 314 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం 23 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

## తిరుమలను రాజకీయ పునరావాస

# కేంద్రంగా మార్చారు

### - సీఎం చంద్రబాబు

**అక్షర విజేత, అమరావతి,**

వైసీపీ ఐదేండ్ల పాలనలో అన్ని వ్యవస్థలను నాశనం చేసినట్లుగానే పవిత్రమైన తిరుమల క్షేత్రాన్ని అపవిత్రం చేశారని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఆరోపించారు. ఉండవల్లి నివాసంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. తిరుమల కొండపై ఉన్న నిబంధనలన్నీ పక్కనపెట్టి పాలన కొనసాగించారని దుయ్యబట్టారు. తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని వైసీపీపై మండిపడ్డారు. టీటీడీ పాలక మండలి సభ్యుల నియామకాన్ని ఇష్టారీతిన జరిపారని, అనామకులకు అవకాశాలు కల్పించారని ఆరోపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంలోనూ కల్తీ నెయ్యిని ఉపయోగించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. తిరుమల ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారిని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. తప్పులు చేసే వారిని స్వామివారు ఎప్పటికప్పుడు శిక్షలు వేస్తారని పేర్కొన్నారు. ఇప్పటివరకూ పాలకులెవ్వరూ తిరుమల పవిత్రత దెబ్బతీసే సాహసం చేయలేదని వివరించారు. వైసీపీ ప్రభుత్వ తప్పులను సరిదిద్దుతూ వ్యవస్థలను చక్కబెడుతున్నామని చంద్రబాబు వెల్లడించారు. వైసీపీ నాయకులు నేరం చేయడం, తప్పించుకోడానికి ఎదురుదాడి చేయడం అలవాటుగా మారిందని విమర్శించారు. కూటమి అధికారం చేపట్టగానే తిరుమల నుంచే ప్రక్షాళన మొదలు పెట్టామని,



తిరుమలలో గోవింద నామస్మరణే వినపడాలనే సంకల్పంతో అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

## చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని

## ప్రధాని మోదీకి జగన్ లేఖ



**అక్షర విజేత, అమరావతి,**

తిరుమల శ్రీవారి లడ్డూ వివాదంపై వైసీపీ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లేఖ ప్రధాని నరేంద్ర మోదీ కి లేఖ రాశారు. వాస్తవాలు నిగ్గుతేల్చాలని లేఖలో కోరారు. తన రాజకీయాల కోసం చంద్రబాబుటీటీడీ ప్రతిష్టను దిగజార్చారని ఆరోపించారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యల వల్ల స్వామివారి కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని, సీఎం పదవి ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యవహరించారని ఫిర్యాదు చేశారు. టీటీడీ సాంప్రదాయాలపై అనుమానాలు పెంచేవిధంగా మాట్లాడారని, సున్నితమైన అంశాన్ని రాజకీయ అవసరాల కోసం వాడుకున్నారని పేర్కొన్నారు. టీటీడీ ప్రతిష్టను దిగజార్చిన చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని లేఖలో డిమాండ్ చేశారు.

## రాజకీయ లబ్ధి కోసం వెంకటేశ్వర స్వామిని కూడా

# వదలని సీఎం చంద్రబాబు

### - మాజీమంత్రి రోజా

**అక్షర విజేత, అమరావతి,**

తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డూ వివాదంపై మాజీ మంత్రి రోజా ఈరోజు మైక్ ల ముందుకు వచ్చారు. ఆమె మైక్ ల ముందు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై మండిపడ్డారు. జగన్ అధికారంలో ఉన్న ప్పుడు మోదీ, సీజేఐలు, చంద్రబాబు సైతం కుటుంబాలతో తిరుపతి వెళ్లారని, మరి లడ్డూ రుచిలో తేడా ఉంటే ఆ రోజే ఫిర్యాదు ఎందుకు చేయలేదని నిలదీశారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న ఆరోపణలు సరికాదని, టీటీడీ ఈవో శ్యామల రావు బాధ్యతలు తీసుకున్న వెంటనే స్వచ్ఛమైన నెయ్యిని వాడుతున్నట్లు తెలిపారని అన్నారని గుర్తుచేశారు.




# త్వరలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ....

### - 100 రోజుల్లో ఏం చేశామో ప్రజలకు వివరించాలన్న చంద్రబాబు

**అక్షర విజేత, అమరావతి,**

ఏపీ సీఎం చంద్రబాబు నేడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలు, గ్రామ స్థాయి టీడీపీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. త్వరలోనే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పారు. నామినేటెడ్ పోస్టుల భర్తీకి కసరత్తు చేస్తున్నామని, కూటమిలోని మూడు పార్టీల్లో కష్టపడ్డ నేతలకు ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని, వారి త్యాగాలు చిరస్మరణీయం అని కొనియాడారు. కార్యకర్తలకు ఇచ్చే ప్రమాద బీమాను రూ.2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచామని వెల్లడించారు. పార్టీ స్కిల్ డెవలప్‌మెంట్,



ఎంపవర్‌మెంట్ విభాగం ద్వారా యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణను ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామని వివరించారు.


## తిరుమలలో రేపు

# శాంతి హోమం..



### - ప్రకటించిన సీఎం చంద్రబాబు

తిరుమలలో సోమవారం శాంతి హెూమం నిర్వహించనున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం సలహా మండలి శాంతి హెూమం నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు శాంతిహెూమం, పంచగవ్యప్రోక్షణ చేయనున్నట్లు సీఎం పేర్కొన్నారు. తిరుమలలో ఆగస్టు 15న జరిగిన తప్పునకు యాగం చేశారన్నారు. చంద్రబాబు ఆదివారం ఉండవల్లిలోని నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీకి మాజీ సీఎం వైఎస్ జగన్ లేఖ రాయడాన్ని తప్పుపట్టారు. జగన్ ఎంతో అపచారం చేసి.. దాన్ని సమర్థించుకుంట ున్నారన్నారు. నిన్నటి నుంచి ఒక్కొక్క స్టేట్‌మెంట్ చూస్తుంటే కడుపు రగిలిపోయి ఆవేశం వస్తుందన్నారు. సీఎంగా ఉన్న వరకు మతసామరస్యం కాపాడడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా చేసిన అపచారాలన్నీ కప్పిపుచ్చుకుంటున్నారని.. ఎదురు దాడి చేస్తున్నారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 3.75లక్షల వీఐపీ టిక్కెట్లు ఇచ్చారన్నారు. తిరుమల ప్రక్షాళనకు దేవుడు తనకొక అవకాశం ఇచ్చారని శ్యామలరావుకి చెప్పి.. అందుకనుగుణంగా పని చేయాలని ఈవోగా నియమించామని వివరించారు. లడ్డూ నాణ్యతపై అనుమానంతోనే నాలుగు



ట్యాంకర్లలో నెయ్యి శాంపిల్స్‌ను ఎన్‌డీడీబీకి పంపామని.. ల్యాబ్‌లో పరీక్షల తర్వాత ఎస్ వేల్యూస్‌లో భారీ వ్యత్యాసాలు వెలుగు చూశాయని చెప్పారు. ఈవో సదరు సంస్థలకు నోటీసులు ఇచ్చి, బ్లాక్ లిస్ట్‌లో పెట్టారన్నారు. చర్యల కోసం నిపుణుల కమిటీ కూడా వేసి మళ్లీ టెండర్లు పిలిచారన్నారు. అక్రమాలపై ఐజీ, ఆపైస్థాయి అధికారితో సిట్ ఏర్పాటు చేస్తామని, సిట్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని సీఎం చెప్పారు.

## తాడేపల్లిలో జగన్ ఇంటి

## వద్ద ఉద్రిక్తత..



**అక్షర విజేత, అమరావతి,**

వైసీపీ అధినేత , మాజీ సీఎం వైఎస్ జగన్ ఇంటి వద్ద ఆదివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పవిత్రమైన తిరుమల లడ్డూ తయారిలో కల్తి నెయ్యిని వాడారంటూ బీజేవైఎం(కు చెందిన కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. గుంటూరు జిల్లా తాడేపల్లి లోని జగన్ ఇంటిని ముట్టడించేందుకు కార్యకర్తలు యత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసి తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత నాలుగురోజులుగా ఈ అంశంపై వామపక్షాలు మినహా అన్ని రాజకీయ పార్టీలు స్పందించాయి. ధార్మిక సంఘాలు, సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, తదితర సంఘాలు స్పందించి కల్తీకి పాల్పడ్డ బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# చట్టాన్ని మీ చేతుల్లో తీసుకుంటే సహించేది లేదు

## విశ్వహిందూ పరిషత్ చైర్మన్ దేవరెడ్లపల్లి రాజేష్



**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి** రాయదుర్గం పట్టణంలోని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అనుమతులు లేని చర్చి లను ఏర్పాటు చేసి మతమార్పిడి ప్రచారం చేస్తే సహించేది లేదని విశ్వహిందూ పరిషత్ చైర్మన్ దేవి రెడ్డిపల్లి రాజేష్ అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఎవరికి ఇష్టమైన మతాన్ని వారు స్వీకరించవచ్చు. అయితే నిభందనలకు లోబడి మత ప్రచారం చేసుకోవాలి. చట్టంలో రూపొందించిన నిబంధనల మేరకు సంబంధిత అధికారి దగ్గర అనుమతులు పొంది ప్రార్థన మందిరాలను నిర్మాణం చేసుకోవాలి. ఇకపోతే, మేము గొర్రె బిడ్డలమని, ఏసు మా కాపరి అని మీరే ప్రార్థనల సందర్భంగా చెప్పుకోవడం జరుగుతోంది. అని తెలియజేశారు. మరి రాధా మనోహర్ దాస్ మిమ్మల్ని గురువు ఎలాంటి అభ్యంతరకర మాటలు చెప్పలేదు. ఆరు పనులు చేస్తున్నారంటూ ఆయన ఆ విధంగా వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత అంటరానితనంపై బలమైన చట్టాలను రూపొందించింది. అంటరానితనం ఇంకా ఎక్కడైనా ఉంటె వెంటనే సమీప పోలీసులకు ఫిర్యాదు చేయాలి కానీ దానిని ఎదుర్కొనేందుకు మతం మారకూడదని తెలిపారు. అలాగే ఎక్కడైనా స్కూళ్లలో అంటరానివారని పిల్లల్ని వెనక సీట్లలో కూర్చోబెడితే అలాంటి స్కూల్ లపై తగిన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాలే కానీ మతం మారకూడదని పేర్కొన్నారు. మతం మారడం అనేది అన్నిటికి సమాధానం కాదు అన్నారు. ఎంతమంది పాస్టర్లు తమ సర్టిఫికెట్లలో హిందూ ఉప కులం పేరు పెట్టుకొని ప్రభుత్వ లబ్ధి పొందుతూ, ఉద్యోగాలలో స్థిరపడ్డారో లెక్కలు తేలుద్దాం అన్నారు. ఎంతమంది పాస్టర్లు తమ పిల్లల స్కూల్ సర్టిఫికెట్లలో ఎందుకు హిందూ ఉప కులం పేరుతో కొనసాగుతున్నారో బయటపడతామన్నారు. రాజ్యాంగం మా దళిత సోదరులకు ఇచ్చిన రిజర్వేషన్లను మీరు కొల్లగొడుతుండడం నిజం కాదా అని సామాజిక హోదా కోసం మతం మారామని చెబుతూ మన దళిత సోదరులకు ఇచ్చిన రిజర్వేషన్లను అంటిపెట్టుకొని ఉండడం ఎంతవరకు సమంజసమని చట్ట ప్రకారం, మతం మారడం తప్పు కాదు, కానీ మతం మారాక మీ సర్టిఫికెట్లను మార్చుకోకుండా ఎందుకు కొనసాగిస్తున్నట్టు అని ప్రశ్నించారు. చాలా మంది పాస్టర్లు మతాన్ని అడ్డుపెట్టుకొని వీధికి ఒక చర్చి సరైన అనుమతులు పొందకుండా ఏర్పాటు చేసి మతంతో వ్యాపారం చేస్తూ ఉండడం నిజం కదా అని ప్రశ్నించారు. ఒకవేళ వ్యాపారం కాదని వాదిస్తే బయటి ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ చర్చిలు ఏర్పాటు చేస్తూండటంలోని మర్మమేంటి అంటూ ఆయన తెలియజేశారు. రాయదుర్గంలో ఉన్న 80 నుండి 90 శాతం మంది పాస్టర్లు బయట ప్రాంతాల నుంచి ఎందుకు వచ్చారన్నారు. కొన్ని చర్చిలలో పాస్టర్లు, చర్చికి వచ్చే ప్రజలు అందరూ పక్కనున్న కర్ణాటక ప్రాంతం నుండి వచ్చి, ప్రార్థనలు చేసుకుని వెళ్లిపోతుండటం ఎందుకని బైబిల్లో పాస్టర్లకు బోధించిన నిబంధనలకు లోబడి పాస్టర్ల జీవనశైలి ఉన్నదా అన్నారు. మీకు చేతనైతే గురువు విసిరిన సవాలను స్వీకరించి వారు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పి ఆయన్ని మతం మార్చండి. బెదిరించడం ఇది సరైంది కాదు దేవిరెడ్డిపల్లి రాజేష్ తెలియజేశారు.

## తీవ్ర స్థాయికి చేరిన ఏలూరుపాడు అంబేద్కర్ ఫ్లెక్సీ వివాదం...

## ఉండి ఎమ్మెల్యేరఘురాం కృష్ణంరాజు దేశద్రోహం ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలి...

## ఏలూరుపాడు ధర్నా చేపట్టిన ఎస్టీ ఎస్టీ ఎస్సీ ఎస్టీ దళిత నాయకులు...

**అక్షర విజేత, ఏలూరుపాడు:**
నిన్న మాజీ ఎంపీ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు అనుచిత ప్రవర్తనపై అంబేద్కర్ చౌక్ నందు భారీ నిరసన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీని ఒక రాజకీయ పార్టీ కోసం ఒక మతం కులం కోసం కావాలని దురుద్దేశంతో ఒక రౌడీలా ఒక వీధి గుండాల ప్రవర్తించి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఫ్లెక్సీని బహిరంగంగా తను చెపుతూ సుమారు 20 మందితో ఫ్లెక్సీ చింపి అంబేద్కర్ ఫ్లెక్సీని అక్కడికి వచ్చిన వారంతా కాళ్లతో తొక్కి అంబేద్కర్ ని యావత్తు భారత రాజ్యాంగాన్ని అవమానప రిచినారు ఇలా ఉండటం చాలా హేమంత్ చర్యని ముఖ్యంగా జాతులు మధ్య కులాల మధ్య గొడవలు సృష్టించి దేశంలో అల్లరి సృష్టించే విధంగా ప్రవర్తించిన రఘురాం కృష్ణంరాజు పై దేశద్రోహం చట్టం కూడా మోపి ఎస్సీ అట్రాసిటీ కేసు కూడా ఆయనపై నమోదు చేయాలని దళిత సంఘాలు ఆరోపించాయి ఈ కార్యక్రమంలో ఏపీ బహుజన జేఏసీ ఫౌండర్ ఫౌండర్ అండ్ కన్వీనర్ తాళ్లూరి మధు మాజీ ఎం పి జి. వి హర్ష కుమార్ జై బీమ్ సేవాదళ్ మీసాల జయరాజు గంట సుందర్ కుమార్ నల్లి రాజేష్ గుమ్మాపూర్ సూర్య వరప్రసాద్ బిరుదు రమేష్ పెంద్ర వీరన్న సీఎం మంగరాజు గమిడి నెల్సన్ పాలవెల్లి మంగ జాలే సునీత చోడదాసు గంగయ్య గర్కుముక్కు మేరీ అలీషా దానం విద్యాసాగర్ ఇల్లూరి సంపత్ రావు కందికట్ల నాగరాజు గునుపూడి యూత్ గొర గణ యూత్ కొడవలి యూత్ కోలామూరు యూత్ గుండె నగేష్ తదితరులు పాల్గొన్నారు.








# చదువుతోపాటుగా క్రీడల్లో రాణించాలి

# క్రీడల్లో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు
- ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయి ఫుట్బాల్ పోటీలు ప్రారంభం
- అండర్ 14 అండర్ 17 బాల , బాలికల





**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం పల్లంట్ల ఈడుపుగంటి. సూర్య ప్రకాష్ రావు, రమణమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయి ఫుట్బాల్ పోటీలను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రారంభించారు ఈ సందర్భంగా. జిల్లా స్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట స్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. తాము చదువుకున్న పాఠశాలకు, గ్రామానికి, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రీడల్లో రాణించడం వల్ల క్రీడాకోటాలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం. విద్య, క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని. పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు ప్రయాణ ఖర్చులను భరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో జిల్లా స్థాయి ఫుట్బాల్. ఎంపిక పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ క్రీడల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొయ్యల మూడి చినబాబు,, మండల పార్టీ అధ్యక్షులుఆంద్రూ అనిల్, గన్ని మని హరికృష్ణ, మాజీ జెడ్పిటిసి. కే సుధారాణి. ఉప సర్పంచ్ కూచిపూడి, సతీష్, సర్పంచ్ ఎన్ వెంకటరమణ. టిడిపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సుంకర దుర్గారావు, ఉప్పులూరు రాంబాబు. మానవతా రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ, ఎంఈఓ తిరుమల దాసు, హెచ్ఎం ఈ వరలక్ష్మి., ఎం అమరావతి., బాదంపూడి ఇందిరా, పేరం రవీంద్రనాథ్, పీడీలు, ఓరుగంటి నాగరాజు, వెంకటేశ్వరరావు, ఓ రామకృష్ణంరాజు, చినబాబు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శులు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం కృష్ణం పాలెం గ్రామంలో ఉన్న అంబేద్కర్ వయోవృద్ధుల ఆశ్రమంలో గుజరాత్ రాష్ట్రంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న జ్యోతి తనతండ్రి స్వర్గీయ రాజ్ కుమార్ జన్మదిన సందర్భంగా పుట్టినరోజు వేడుకలను ఆశ్రమంలో నిర్వహించారుఆశ్రమ వృద్ధులకు భోజన సౌకర్యం కల్పించి పండ్లు పలాలు. కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు కార్యక్రమంలో నరహరిశెట్టి వల్లభాయ్ పటేల్, పాస్టర్ శ్యామ్ సుందర్, పార్డ్ ఇండియా సంస్థ ప్రతినిధి ధూళిపూడి రవీంద్ర ఆశ్రమ వ్యవస్థాపకులు గుదే శ్యామలా దేవి తదితరులు పాల్గొన్నారువృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు



## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులకు సత్కారం

## తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యాదవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి అండర్ 19 క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు ఎంపికైన విద్యార్థినులను ఏపూరి జ్యోత్స్న, అనిశెట్టి లావణ్య, నెల్లి దేవి ప్రియ, తను బోయిన అనూష, బుసల బోయిన కేశవర్ధిని, మురుకుర్తి సంజన, చుక్క షణ్ముఖ ప్రియులను. యాదవులు గ్రామస్తులు విద్యార్థులను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నుదురుపాటి శ్రీనివాస్, పండు, తదితర తెలుగుదేశం ఎన్డీఏ కూటమి నాయకులు గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ రెజ్లింగ్, సెపక్ తక్ర, బాస్కెట్ బాల్, మరియు బాక్సింగ్

**అక్షర విజేత ఉమ్మడి గుంటూరు జిల్లా**రెజ్లింగ్ :అండర్ 14 మరియు 17 బాలుర మరియు బాలికల మరి గుంటూరు జిల్లా ఎంపికలు సోషల్ వెల్ఫేర్ స్కూల్ అచ్చంపేట సరికూరపాడు నియోజకవర్గము జిల్లాలో 24-9-2024 తేదీన జరుగునుసెపక్ తక్ర :అండర్ 14 మరియు 17బాలుర మరియు బాలికలు ఉమ్మడి గుంటూరు జిల్లా ఎంపికలుజిల్లా పరిషత్ హై స్కూల్ నందిగామ గ్రామంలో సత్తెనపల్లి మండలం సత్తెనపల్లి నియోజకవర్గం మల్నాడు జిల్లాలో26-9-2024 తేదీన జరుగునుబాస్కెట్ బాల్: మరియు అండర్ 14 మరియు 17 బాలుర మరియు బాక్సింగ్: అండర్ 14 మరియు17 బాలుర మరియు బాలికలు ఉమ్మడి గుంటూరు జిల్లా ఎంపికలు ఏ ఎం జి హై స్కూల్ చిలకలూరిపేటలో పల్నాడు జిల్లా లో 28-9-2024 తేదీన జరుగునుబాస్కెట్ బాల్ : 14 అండర్ మరియు17 ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికలు ఎంపికలు మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్ నరసరావుపేట పల్నాడు జిల్లాలో 30-9-2024 తేదీన జరుగునుఎంపికలకు వచ్చువారు ఉదయం 9.00 గంటలకు సరైన ధ్రువపత్ర ముల తో హాజరు కావాలని పల్నాడుజిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ యన్ సురేష్ కుమార్ తెలిపారు వివరాలకు 9505143567

## అండర్17 బాయ్స్ మరియుగర్ల్స్ అంతర్ జిల్లాల ఫుట్బాల్ స్కూల్ గేమ్స్ పోటీలు

**అక్షర విజేత వినుకొండ**

ఈ నెల 28,29,30 వ తేదీలలో అండర్ 17 బాయ్స్ గర్ల్స్ అంతర జిల్లాల ఫుట్బాల్ స్కూల్ గేమ్స్ లొయోల హై స్కూల్ ,వినుకొండ లో జరుగుతున్నాయి..దీనిలో భాగంగా రీజినల్ ఇన్స్ట్రక్టర్ ఆఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహబూబ్ భాష లొయోల స్కూల్ ప్రిన్సిపాల్ రవి ఫాదర్ , కారెస్పాండెంట్ జ్ఞాన దేవన్ స్కూల్ గేమ్స్ సెక్రెటరీ సురేష్ కుమార్, చిరంజీవి, రాధ కృష్ణ, వీరంజనేయులు, యాలమంద తదితరులు పాల్గొని గ్రౌండ్ మరియు క్రీడాకారులు వసతి గృహాలు పరిశీలించారు.



## బాల్ బ్యాడ్మింటన్, ఖో ఖో,ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్ సెలక్షన్స్

**అక్షర విజేత ఉమ్మడి గుంటూరు జిల్లా**

బాల్ బ్యాడ్మింటన్ :బాలుర అండర్ 14 మరియు అండర్17 ఉమ్మడి గుంటూరు జిల్లా ఎంపికలు జిల్లా పరిషత్తు హై స్కూల్ పసు మర్రు గ్రామం చిలకలూరిపేట నియోజకవర్గంలో 25-9-2024 తేదీలలో జరుగును

బాల్ బ్యాట్మింటన్: బాలికల అండర్ 14 మరియు అండర్ 17 ఉమ్మడి గుంటూరు జిల్లా ఎంపికలు జిల్లా పరిషత్ హై స్కూల్ శ్యామలాపురం మండలం వినుకొండ నియోజకవర్గం లో 26-9-2024 తేదీలలో జరుగును ఖో ఖో: అండర్ 14 మరియు అండర్ 17 బాలుర మరియు బాలికల ఉమ్మడి గుంటూరు జిల్లా ఎంపికలు బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ కారంపూడి మాచం. నియోజకవర్గం లో 1-10-2024 తేదీలలో జరుగునుఎంపికలకు వచ్చువారు ఉదయం 9 గంటలకు తగు దృవపత్ర ములతో హాజరుకావాలని పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎన్ సురేష్ కుమార్ తెలిపారు.

## ఘనంగా.తెలుగుదేశం పార్టీ యువ గళం నేత జన్మదిన వేడుకలు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం నేత యువ గళం నేత కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొవ్వూరు నియోజకవర్గంలోని. తెలుగుదేశం పార్టీ నాయకులు, యువగళం నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసిన ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులకు, యువ గళం నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.



## జిల్లా పరిషత్ మాజీ చ్కైర్మన్ ముళ్ళపూడి బాపిరాజుకు పరామర్శ

### పరామర్శించిన ఆంధ్ర షుగర్స్ జే ఎం డి పెండ్యాల అచ్చిబాబు

## ఎన్డీఏ కూటమి నాయకులు

**అక్షర విజేత, దేవరపల్లి** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు తండ్రి శనివారం స్వర్గస్తులయ్యారు. ఆదివారం ఆంధ్ర షుగర్స్ జే ఎం డి. పెండ్యాల అచ్యుతరామయ్య (అచ్చిబాబు) ముళ్ళపూడి బాపిరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాపిరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు , ఎంపీటీసీ. రావూరి వెంకటరమణ , గోపాలపురం నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు వల్లూరి సత్యనారాయణ (సత్తిపండు) , గుంటముక్కల వేణు, ఆలపాటి రామకృష్ణ , మండల జనసేనపార్టీ అధ్యక్షులు చోడసాని బాపిరాజు , నియోజకవర్గ జనసేన పార్టీ ఐటీ. కో-ఆర్డినేటర్ ఉన్నమట్ల సత్యకిరణ్, నియోజకవర్గం జనసేనపార్టీ వీరమహిళ సెంధిల్ కుమారి , నియోజకవర్గం జనసేనపార్టీ ప్రోగ్రాం కమిటీ మెంబర్ కవులూరి సత్తిబాబు , చీపురుగూడెం గ్రామ జనసేనపార్టీ అధ్యక్షులు జీ. వరుణ్ కుమార్, హరిబాబు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు ఉన్నారు





# విజయవాడ వరద బాధితులకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు పంపిణీ

## బోడాల వెంకట్ ఫ్రెండ్స్, తాళ్లపూడి జర్నలిస్టులో ఆధ్వర్యంలో





**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం, తాళ్లపూడి మండలం నుండి విజయవాడ వరద బాధితుల సహాయార్థం బోడాల వెంకట్ అండ్ ఫ్రెండ్ సర్కిల్ మరియు తాళ్లపూడి జర్నలిస్టులు ఆధ్వర్యంలో. వరద బాధితులకు నిత్యవసర సరుకులు వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. అప్పన రాజా,కోడమంచిలి శ్రీనివాస్ పలువురు జర్నలిస్టులు. తెలుగుదేశం నేత కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# వరదల్లో విద్యుత్ ఘాతానికి గురై యువకుని మృతి.

**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**

రూ.5లక్షల సాయం అందించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు.ఎన్టీఆర్ జిల్లా, మైలవరం,వరదల నేపథ్యంలో విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందిన యువకుని కుటుంబాన్ని ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం ఆదుకుంది.బాధిత కుటుంబానికి రూ.5లక్షల సాయం మంజూరు చేయగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆదివారం చెక్కును అందజేశారు.మైలవరం పట్టణానికి చెందిన అమిదేపురం దుర్గాప్రసాద్ అనే యువకుడు అకాల వర్షాలు, కుంభవృష్టి కారణంగా ఇంట్లోనే ప్రమాదవశాత్తు విద్యుత్తు ఘాతానికి గురై మృతిచెందాడు.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు రూ.5లక్షల సాయాన్ని మంజూరు చేయించారు.నేటి ఆదివారం మైలవరం పట్టణంలోని మృతుని నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు చెక్కును స్వయంగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకే కార్డెన్ అండ్ సెర్చ్ మైనర్ యువకులు బైక్ నడిపితే కఠన చర్యులు

## అక్రమ మద్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు

## -రాయదుర్గం అర్బన్ సీఐ జయ నాయక్

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం

మండలంలోనిమెచ్చిరి గ్రామంలో నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్ అర్బన్ సీఐ జయ నాయక్. ఆదివారం రాయదుర్గం మండలంలోని మెచ్చిరి గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ. జయా నాయక్ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, ఉంటే పోలీసులకు సమాచారం తెలపాలన్నా రు. రెండు వర్గాల మధ్య ఏ గొడవలు జరగకుండా చూసుకోవాలన్నారు పాత కేసులో నేరస్తులు అక్రమ మద్యం అమ్మిన నేరస్తులు అనుమానితులు ఇల్లు పరిసర ప్రాంతాలు వాహనాలు చెక్ చేశారు, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను చేసుకొ వద్దని, చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడ కూడదని సూచించారు. గ్రామాల్లో సమ స్యలున్నా పోలీసుల దృష్టికి తీసు కురావాలని లేద డయల్ 100 కు కాల్ చేయాలనిసూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడితే చర్యలు తప్ప వన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ విధిగా ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల వల్ల దొంగతనాలు చేయడానికి భయపచతారన ఆసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ లు. పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్స్, మహిళా పోలీసులు, పాల్గొన్నారు.




# ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేసిన వసంత

**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం,గత ప్రభుత్వ పాలనలో గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను సీఎం చంద్రబాబు చక్కదిద్దుతున్నారన్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆదివారం పాల్గొన్నారు.అక్కడి ప్రజల ఇళ్లకు వెళ్లి వారి ఇబ్బందులు, కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత గ్రామంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద కూటమి ప్రభుత్వ వంద రోజుల పాలనపై పలువురి అభిప్రాయాలను విన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమ కరపత్రాలు పంపిణీ చేసి, వందరోజుల ప్రగతి, సీఎం కష్టపడుతున్న వైనం గురించి ప్రజలకు వివరించారు. అనంతరం వారి సమ్మతితో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ.. వందరోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలు వివరించారు.ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే మెగా డీఎస్సీతో నిరుద్యోగ యువతకు భరోసా కల్పించడమే కాకుండా రానున్న ఐదేళ్లలో ఇరవై లక్షల ఉద్యో గావకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 175 అన్న క్యాంటీన్లు ప్రారంభించి రూ.5కే భోజనం అందిస్తున్నామన్నారు. వైకాపా పాలనతో రాష్ట్రంలో అర్థిక పరిస్థితి, అయోమయంగా మారినా, ప్రకృతి విపత్తులతో విజయవాడ అతలాకుతలమైనా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే అత్యధిక వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలు అందజేయడంతో పాటు, ఒకటో తేదీనే అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ లాభం కలిగేలా ప్రజలతో ఇది మంచి ప్రభుత్వం అనిపించుకునేలా సీఎం పాలన అందిస్తున్నారని వెల్లడించారు.ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద వరద బాధితులను సీఎం చంద్రబాబు నాయుడు, స్వయంగా పరామర్శించారన్నారు. అలానే వరద బాధితులను సత్వరమే ఆదుకున్నారని అన్నారు. త్వరలోనే నష్టపరిహారం అందుతుందన్నారు. వరదల్లో మృతి చెందిన వారికి రూ.5లక్షల చొప్పున నష్టపరిహారం ఇచ్చామని అన్నారు. బుడమేరు గండ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చివేశామన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు,పాల్గొన్నారు.




# ఉండి.ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ను వెంటనే అరెస్ట్ చేయాలి

## దుభ చర్లలోదళిత సంఘాలు నిరసన కార్యక్రమం

### అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం మానవహారం




**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా. గోపాలపురం నియోజ నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలో ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఫ్లెక్సీ ని తొలగించిన ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు ను. వెంటనే అరెస్టు చేయాలని నిరసనకు దిగిన వివిధ దళిత సంఘాలు. మానవహారం నిర్వహించి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి దళితులు. తమ నిరసనను తెలియజేశారు అనంతరం దుబాచర్ల లో నల్లజర్ల సి ఐ నక్క శ్రీనివాస్, ఎస్ ఐ శ్రీహరి బాబు మరియు పోలీస్ సిబ్బంది సమక్షంలో మానవహారం నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పర్యవేక్షించారు.

# పెద్దాపురం నూతన డిఎస్పి ని కలిసిన సిఐ ,ఎస్ఐలు.

**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా, పెద్దాపురం సబ్ డివిజన్ నూతన డిఎస్పీగా శ్రీహరి రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈరోజు తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు, కోటనందూరు ఎస్సై టి రామకృష్ణ, డి.ఎస్.పి శ్రీహరి రాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తుని నియోజకవర్గంలో శాంతిభద్రతల మీద డిఎస్పీకి సీఐ చెన్నకేశవ వివరించారు.



# కొండపల్లిలో ఆర్థో స్కోపీ అత్యాధునిక శస్త్ర చికిత్స విజయవంతం

అక్షర విజేత మైలవరం ప్రతినిధి

డాక్టర్ మామిడి రత్నమోహన రావు వెల్లడి ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ, కొండపల్లి, డాక్టర్ మోహన రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ లో ఆర్థో స్కోపీ (కీ హెూల్) అత్యాధునిక శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రముఖ ఆర్థోపెడిక్ అండ్ ట్రామా సర్జన్ డాక్టర్ మామిడి రత్న మోహన రావు తెలిపారు. హాస్పిటల్ లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సర్జరీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. కొండపల్లికి చెందిన ఓ యువతి (24) బైక్ పైనుంచి కింద పడడంతో మోకాలిలో లెగ్ మెంట్స్ (ఎముకకు ఎముకకు కనెక్షన్) కట్ అయిందన్నారు. మోకాలి పక్కన కండరాలు తీసి లెగ్ మెంట్స్ కట్ అయిన చోట అమర్చినట్లు చెప్పారు. మోకాలికి కోత లేకుండా చిన్నచిన్న రంధ్రాలు ఏర్పాటు చేసి ఈ సర్జరీని విజయవంతంగా పూర్తి చేసినట్లు వివరించారు. దీంతో నెలన్నర రోజుల్లోనే పూర్తి స్థాయిలో కోలుకోవచ్చున్నారు. శస్త్ర చికిత్స చేసిన రెండో రోజే పేషెంట్ ను నడిపించినట్లు వివరించారు. ఆర్థోస్కోపీ శస్త్ర చికిత్స ద్వారా లెగ్ మెంట్స్, మెనీ స్కస్ గాయాలను సరి చేసుకోవచ్చున్నారు. ఈ ప్రాంత ప్రజలకు చేరువ అయిన కార్పొరేట్ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలాంటి అత్యాధునిక శస్త్ర చికిత్స ఈ ప్రాంతంలో నిర్వహించడం ఇదే ప్రథమం కావడం,విశేషం అని ఆయన అన్నారు.





# మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులను సన్మానించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

అక్షర విజేత. నంద్యాల :

నంద్యాల పట్టణ శివారులో గల ఎస్డిఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాల నందు అత్యధికముగా మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులకు మరియు జేఈఈ మెయిన్స్ మరియు అడ్వాన్స్ లో అత్యధిక మార్కులు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగామంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎంతో కృషి పట్టుదలతో అత్యధిక అత్యధికముగా మెడికల్ సీట్లు మరియు ఇంజనీరింగ్ సెట్లు మెడికల్ జేఈఈ మెయిన్స్ సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఇంతటి విజయానికి కృషిచేసిన కళాశాల యజమాన్యము చైర్మన్ శనివారపు కొండారెడ్డి ప్రత్యేకంగా అభినందించడం జరిగింది అలాగే భవిష్యత్తులో మరెన్నో మెడికల్ షీట్లు జేఈ మెయిన్స్ అడ్వాన్స్ సీట్లు సాధించి నంద్యాలకే దేశస్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావలసిందిగా విద్యార్థి విద్యార్థులను కోరడం జరిగింది . అలాగే కేక్ కట్ చేసి విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం కాలేజీ యాజమును ఫరూక్ ఘనంగా సన్మానించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమములో ఎస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎస్ వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.



















## మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజును పరామర్శించిన దేశం నేత ముళ్ళపూడి దొరాజి చౌదరి

అక్షర విజేత, దేవరపల్లి

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు తండ్రి శనివారం స్వర్గస్తులయ్యారు. ఆదివారం వారి స్వగృహంలో. పార్థివ దేహానికి నివాళులర్పించి. ముళ్ళపూడి బాపిరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన. దేవరపల్లి మండలం దుద్దుకూరు తెలుగుదేశం నేత ముళ్ళపూడి దొరాజి చౌదరి.

మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులను సన్మానించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



## గ్రామాలలో రాజకీయాలు వద్దు కలిసిమెలిసి మెలగాలి.

## సీఐ వెంకటరమణ

## కార్డెన్ అండ్ సెర్చ్ చేసిన పోలీసులు

అక్షర విజేత డి హిరేహాల్

అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హిరేహాల్ మండల పరిధిలోని కళ్యగ్రామం నందు సిఐ వెంకటరమణ అధ్యక్షతన ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సర్చ్ నిర్వహించారు. పాత కేసుల్లోని నేరస్తులు అక్రమ మద్యం అమ్మిన నేరస్తులు అనుమానితులు ఇళ్లల్లో పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయడం జరిగిందని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గ్రామాలలో శాంతియుతంగా ఉండాలని ఏదైనా సమస్య తలెత్తుతే చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని తప్ప వేరే రకంగా పోకూడదని ఆయన సూచించారు.ఇందులో భాగంగా కర్ణాటక మద్యమం అమ్ముతున్న వ్యక్తిని పట్టుకుని అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఆపరేషన్లు రాయదుర్గం రూరల్ సర్కిల్ ఎస్పైలు కనేకల్ ఎస్పై నాగమధు బొమ్మనల్ ఎస్పై నబి రసూల్ గుమ్మగట్ట ఎస్పై పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.





## అలరించిన బుర్రకథ ప్రదర్శన



అక్షర విజేత:విజయనగరం ప్రతినిది:పట్టణంలోని తోటపాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఆదివారం సాయంకాలం ప్రదర్శించిన రామ రాజ్యం బుర్రకథ ప్రేక్షకులను అలరించింది. విజయనగరం పట్టణం కాళ్ల నాయుడు మందిరం కాళ్ల అప్పారావుకు చెందిన మజ్జిగౌరి బుర్రకథ దళం రామరాజ్యం బుర్రకథను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. శ్రీ వెంక టేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాలను పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బుర్రకథ బృందంలో వాణికుమారి, ఈశ్వరమ్మ వంతలుగా వ్యవహరించగా హార్మోనియం పై శివకుమార్, డోలకపై రాంబాబులు వాయిద్య సహకారం అందించారు. బుర్రకథ అద్యంతం శ్రీరామచరితంలో ఘట్టాలను వివరిస్తూ మధ్యలో ఆలపించిన భక్తి గీతాలు ప్రేక్షకులని అలరించాయి. ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలకు భక్తులంతా విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం.వి.ఎస్.భగవాన్,ఆలయ కమిటీ కార్యదర్శి కె.వి.రమణాజీ, ప్రతినిధులు భీమ్‌సింగ్, ఉమాశంకర్, విజయ్‌కుమార్, ఎన్. శ్రీనివాసరావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పండుగలో టోల్ ఫీజు వసూలు వద్దు : మంత్రి కొండపల్లిని కోరిన లోక్‌సత్తా అధ్యక్షులు భీశెట్టి!!

**అక్షర విజేత:విజయనగరం ప్రతినిది:**
విజయదశమి పండగ ప్రారంభం నుండి పైడితల్లి అమ్మవారి పండగ ముగిసే వరకూ విజయనగరం నుండి విశాఖపట్నం వెళ్లే దారిలో జొన్నాడ వద్ద అక్రమంగా నిర్మించి వసూలు చేస్తున్న టోల్‌ప్లాజాలో టోల్ ఫీజుల వసూలు లేకుండా చెయ్యాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న పరిశ్రమలు, విదేశీ పెట్టుబడుల,సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు ఆదివారం విజయనగరంలో మంత్రితో సమావేశమైన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అక్టోబర్ నెల ప్రారంభంనుండి పైడితల్లి అమ్మవారి పండగ పూర్తి అయ్యేలోగా లక్షలాదిమంది ప్రజలు కుటుంబసభ్యులతో విజయనగరం జిల్లాకు చేరుకుంటారని అక్రమ టోల్ ప్లాజా ఫీజు వసూలు వలన ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడతారని తెలిపారు.రాష్ట్ర మంత్రిగా కొండపల్లి శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్, జిల్లాలో ఎమ్మెల్యేలు, ఎంపీలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి తగిన ఆదేశాలు జారీ చెయ్యాలని కోరారు, జిల్లా పౌర వేదిక నుండి అన్ని ప్రజాసంఘాలు,కలిసి వచ్చిన రాజకీయపార్టీలతో కలిసి చేసిన టోల్ గట్ వ్యతిరేక ఉద్యమం చేసి రెండు



నెలలు పూర్తి కావచ్చినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో కనీసం చలనం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారని,నాయకుల్లో అధికారుల్లో చలనం లేకపోతే త్వరలో మరో ప్రజా ఉద్యమానికి సిద్ధం చేస్తామని భీశెట్టి హెచ్చరించారు.

# విద్యుత్ షాక్తో రైతు మృతి

**కుటుంబాన్ని పరామర్శిస్తున్న రైతు సంఘం నాయకులు**
**విద్యుత్ షాక్ తో మృతి చెందిన రైతు కుటుంబానికి పరిహారం చెల్లించాలి- ఏపీ రైతు సంఘం**

**అక్షర విజేత బనగానపల్లె సెప్టెంబర్ 22**
విద్యుత్ షాక్ తో పొలంలో మృతి చెందిన రైతు అంగజాల ఎల్లసుబ్బయ్య కుటుంబానికి ప్రభుత్వం 20 లక్షల పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి సుబ్బారాయుడు డిమాండ్ చేశారు ఆదివారం మండలంలోని పలుకురు గ్రామంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన రైతు అంగజాల ఎల్లసుబ్బయ్య కుటుంబాన్ని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు, బేతంచెర్ల మండల నాయకులు బి. బాల శేఖర్ లు పరామర్శించారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన రైతు అంగజాల ఎల్లసుబ్బయ్య పొలం లో సేద్యం పనులు ముగించుకొని వస్తుండగా, గుంటికను,ఎద్దుల కాడి మీద పెడుతుండగా గుంటికకు కరెంటు తీగలు తగిలడం వల్ల కరెంట్ పాసై మృతి చెందారని తెలిపారు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతు మృతి చెందారని పొలంలో తక్కువ ఎత్తులో కరెంటు తీగలు ఉండటం వల్ల గుంటిక తాగడంతో రైతు ఎల్ల సుబ్బయ్య మృతి చెందారని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతు మృతి చెందడం జరిగిందని విద్యుత్ అధికారులపై తగు చర్యలు తీసుకొని ప్రభుత్వం ఎల్లా సుబ్బయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు రైతు ఎల్ల సుబ్బయ్య నలుగురు సంతానం.మని ఇద్దరు మగ , ఇద్దరు ఆడపిల్లలు. వీరిలో రెండవ అమ్మాయి అంగ జాల ప్రమీల, అంగజాల సురేష్ లు పూర్తి అంగవైకల్యం కలిగిన వారని తెలిపారు. కుటుంబ పెద్ద దిక్కు మృతి చెందడంతో వీరి పరిస్థితి అద్వానంగా ఉందని వీరి జీవనం దుర్భరంగా మారనుందని ప్రభుత్వం వెంటనే స్పందించి ఎక్స్‌గ్రేషియా పరిహారం చెల్లించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే చనిపోయిన రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. విద్యుత్ తీగలు పొలంలో వేలాడుతున్నాయని విద్యుత్ అధికారులకు తెలిపిన పట్టించుకోకుండా రైతు రైతు ఎలా సుబ్బయ్య మృతికి కారణమైన విద్యుత్ అధికారును సస్పెండ్ చేయాలని విద్యుత్ న్నతాధికారులు బాధిత రైతుకుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. న్యాయం చేయలేని యెడల,రైతులందరినీ సమీకరించి ఎపి. రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా చేస్తామని హెచ్చరించారు.



# అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే నాయకుడు చంద్రబాబు: ఎమ్మెల్యే అధితిగజపతి కితాబు

**అక్షర విజేత:విజయనగరం ప్రతినిది:**పేదలకు, దివ్యాంగులకు పింఛన్ పెంచి ఘనత చంద్రన్నకే దక్కుతుందని,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసి భూహక్కుదారులుకు ఇబ్బందులు లేకుండా చేసారన్నారు.అన్న క్యాంటీన్లను ప్రారంభించి పేదవాళ్లు ఆకలి తీర్చారన్నారు. విజయనగరం పట్టణం లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం 100రోజులలో చేసే కార్యక్రమాలను వివరించారు.నిరాశలో ఉన్న నిరుద్యోగుల్లో మెగా డీఎస్సీ తో ఆశలు కలిగించారన్నారు.వరదలతో అలమటిస్తే బాధ్యతగల నాయకుడిగా ఆదుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లానాయకులు నాగార్జున, మున్సిపల్ కమిషనర్ నల్ల నయ్య ఎన్డీఏ కూటమి నాయకులు ఐవిపి రాజు,ప్రసాదుల ప్రసాద్,కర్రోతు నరసింగరావు, కందిమురళి,అల్తి బంగారు బాబు,పిల్లా విజయ్ కుమార్, అనురాధ బేగం,కిల్లాన పార్వతి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



# మంజూరైన గృహాలన్నీ 2025 మార్చి నాటికి పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

**అక్షర విజేత:విజయనగరం ప్రతినిది:**
జిల్లాలో మంజూరైన గృహలన్నిటినీ పూర్తి చేయడానికి మన ఇల్లు- మన గౌరవం పేరుతో ప్రభుత్వం ప్రత్యేక గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపడుతున్నాదని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. ఈ నెల 28 న అన్ని గ్రామ పంచాయతీలలో , మున్సిపాలిటీలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి ఎం.పి.డి.ఓ లు, హౌసింగ్ ఇంజనీర్లు , ఈ.ఓ.పి.ఆర్.డి లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 27 వేల గృహాలు మంజూరు చేయడం జరిగిందని, అందులో కొన్ని ప్రారంభం అయ్యాయని, మరికొన్ని ప్రారంభం కానివి ఉన్నాయని, ఇంకొన్ని వేర్వేరు దశలలో ఉన్నాయని వీటన్నిటి నిర్మాణాలు 2025 మార్చి నాటికి పూర్తి చేయాలని తెలిపారు. ప్రధానంగా మున్సిపాలిటీలలో ఎక్కువ లే ఔట్లు ఉన్నాయని, కమీషనర్లు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అన్ని గ్రామాల్లో, మున్సిపాలిటీలలో లబ్ది దారులను వారికి మంజూరు చేసిన గృహాల వద్దకు తీసుకు వెళ్లి చూపించి, నిర్మించుకోడానికి అవగాహన కలిగించాలని తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం కోసం గ్రామ స్థాయి లో నియమించిన ప్రత్యేకాధికారుల సేవలను మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో వినియోగించుకోవాలని తెలిపారు. మున్సిపాలిటిలకు కూడా ప్రత్యేకాధికారులను నియమించడం జరుగుతుందని, అదే విధంగా మండల ప్రత్యేకాధికారులు మండల బృందాలతో సమావేశం ఏర్పాటు చేసి నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా చూడాలని సూచించారు. నిధుల కొరత లేదని వేగంగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం అమలులో ఎలాంటి సందేహాలున్నా హౌసింగ్ పి.డి. ని సంప్రదించాలని తెలిపారు.




# తుని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్‌గా నారపురెడ్డి పద్మావతి

**అక్షరవిజేత, పాయకరావుపేట.**
తుని పరిధిలో గల రోటరీ సంస్థలకు డిస్ట్రిక్ట్ రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గా పాయకరావుపేట చెందిన నారపురెడ్డి పద్మావతి ఇటీవల నియమితులయ్యారు. ఈ సందర్భంగా తుని రోటరీ క్లబ్ వారు పద్మావతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని, సంస్థ సేవలను అన్ని గ్రామాలకు అందించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.






# యూత్ ఐకాన్ అఫ్ విజయనగరం సక్సెస్

**అక్షర విజేత:విజయనగరం ప్రతినిది**
:రోటరీ విజయనగరం సెంట్రల్ ఆధ్వర్యంలో జరుగుతున్న నవతారోత్సవంలో భాగంగా యూత్ ఐకాన్ అఫ్ విజయనగరం కార్యక్రమం జరిగింది. .ఈ కార్యక్రమానికి 260 మంది విద్యార్థులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమం లో మూడు రౌండ్స్ జరుగుతాయి. అందులో ప్రధమ విజేతకు 10000, రన్నర్ కు 5000, మూడవ విజేతకు 3000 రూపాయలు అక్టోబర్ 2న అందజేస్తామని క్లబ్ చైర్మన్ జయకృష్ణ , డైరక్టర్ మంచు కొండా , అశోక్ తెలిపారు. నవతారోత్సవలో ఇది. 13కార్యక్రమం.ఈ నెల ఆఖరి వరకు జరుగుతాయిఅని తెలిపారు. అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులు అన్ని ఈవెంట్లలో పాల్గొనలని కోరారు .ఈ. కార్యక్రమంలో ప్రెసిడెంట్ నాగేశ్వర్రావు. సెక్రటరీ శంకర్ రెడ్డి. అశోక్ మాలు, ఉదయ్, అరుణ్ సోధానా, రామకృష్ణ, ఉదయ్. మారుతీ. టి.ఎల్.ఎన్.మూర్తి, నయన. సుమంత్ మొదలుగు మెంబెర్స్ రొట్రాక్టర్స్ ముకుంద. ఐశ్వర్య. పాల్గొన్నారు.



# క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో 500 మందికి వరద బాధితులకు ఆర్థిక సాయం

**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం, పేదరిక నిర్మూలనకు కృషి చేయాలి.క్రీస్తు సంఘం ఇవాంజెలిస్ట్ నల్లమోతు విజయ రావు(చంటి), అన్నారు, తెదేపా వందరోజుల పాలన సందర్భంగా ఇబ్రహీంపట్నం ప్రసాద్ నగర్ క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో 500 మందికి బియ్యం దుస్తులు,నగదు పంపిణీ,పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఇబ్రహీంపట్నం ప్రసాద్ నగర్ క్రీస్తు సంఘం ఇవాంజి లిస్ట్ నల్లమోతు విజయ రావు (చంటి) అన్నారు. తెలుగుదేశం పార్టీ వంద రోజుల సుపరిపాలన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ల అభిమానం సాక్షిగా ఆదివారం ప్రసాద్ నగర్ క్రీస్తు మందిరం నందు 500 మంది పేదలకు 25 కిలోల బియ్యం, ప్యాంటు షర్టు, చీరే, 500 నగదు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల వచ్చిన వరద బాధితులను క్రీస్తు సంఘం ఆదుకుందని గుర్తు చేశారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు. శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రజలకు అండదండలుగా ఉంటున్నారని అన్నారు. కార్యక్రమంలో నల్లమోతు సువర్ణ ప్రసాద్, నల్లమోతు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



# వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ ఆగాలి - న్యూఢిల్లీలో బి.ఎస్.ఎస్!

**అక్షర విజేత న్యూ ఢిల్లీ:**

విశాఖపట్నంలోని బంగాళాఖాతం తీరానగల వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆలోచనలను మినిస్ట్రీ ఆఫ్ హెవీ ఇండస్ట్రీస్,న్యూఢిల్లీ వారు తక్షణమే విరమించుకోవాలని ఢిల్లీలో గల కేంద్రమంత్రి హెచ్ డి కుమారస్వామి మరియు వారి బృందానికి ప్రత్యేకంగా విన్నవించింది. బి.ఎస్.ఎస్ చీఫ్ హైకోర్టు న్యాయవాది కాకర్ల చంద్రశేఖర్,నేషనల్ కో కన్వీనర్ అడ్వకేట్ సునీల్ కుమార్, బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అమరేష్ లు స్టీల్ ప్లాంట్ అథారిటీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్లాంటు ఉత్పత్తిని తక్షణమే పది మిలియన్ టన్నుల కెపాసిటీగా మారిస్తే, వైజాగ్ స్టీల్ ప్లాంటు లాభాల్లో వచ్చే అవకాశం మెండుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. వేలాది మంది రైతుల పంట పొలాలు ఈ వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసమే త్యాగం చేశారన్నారు. ఉత్తరాంధ్రకు వాణిజ్య రాజధానిగా,ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా మరింత బలపడాలన్నా, కేంద్రం తక్షణమే జోక్యం చేసుకొని వైజాగ్ స్టీల్ ప్లాంట్లో ఉత్పత్తి శాతాన్ని 100 శాతానికి చేర్చితే, ఖచ్చితంగా విశాఖ స్టీల్ ప్లాంటు లాభాల బాటలో నడుస్తుందని వారు కేంద్ర బృందాలని అభ్యర్థించడం జరిగింది.





# సిరిమాను చెట్టు గుర్తింపు

**అక్షర విజేత : విజయనగరం ప్రతినిధి :**

ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉత్సవాలలో వినియోగించు వృక్షన్ని పట్టణ శివారు పెదతాడివాడ గ్రామంలో ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు గుర్తించారు. ఈమేరకు దేవస్థానం ఆధ్వర్యంలో ఇఓ. డివివి. ప్రసాదరావు పర్యవేక్షణలో వేదపండితులు తాతా రాజేష్ శర్మ, సాయికిరణ్ శర్మ లు అర్చకులు ఆ వృక్షానికి పసుపు కుంకుమార్చనలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ వృక్షానికి నూతన వస్త్రాలు కట్టారు. ఈకార్యక్రమంలో జనసేన ఎంఎల్ఏ లోకం మాధవి తోపాటు గ్రామస్తులు పూజలు నిర్వహించి ప్రదక్షిణలు చేసారు. ఈనెల 28న దానిని అధికారికంగా , శాస్త్రోక్తంగా పూజలు జరిపి అదేరోజున విజయనగరం తీసుకువచ్చి సిరిమాను గా మలచడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కూటమి సభ్యులు, గ్రామస్తులు,చెట్లయాజమాని తదితరులు పాల్గొన్నారు. సిరిమాను చెట్టు గుర్తింపు అక్షర విజేత : విజయనగరం ప్రతినిధి : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉత్సవాలలో వినియోగించు వృక్షన్ని పట్టణ శివారు పెదతాడివాడ గ్రామంలో ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు గుర్తించారు. ఈమేరకు దేవస్థానం ఆధ్వర్యంలో ఇఓ. డివివి. ప్రసాదరావు పర్యవేక్షణలో వేదపండితులు తాతా రాజేష్ శర్మ, సాయికిరణ్ శర్మ లు అర్చకులు ఆ వృక్షానికి పసుపు కుంకుమార్చనలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ వృక్షానికి నూతన వస్త్రాలు కట్టారు. ఈకార్యక్రమంలో జనసేన ఎంఎల్ఏ లోకం మాధవి తోపాటు గ్రామస్తులు పూజలు నిర్వహించి ప్రదక్షిణలు చేసారు. ఈనెల 28న దానిని అధికారికంగా , శాస్త్రోక్తంగా పూజలు జరిపి అదేరోజున విజయనగరం తీసుకువచ్చి సిరిమాను గా మలచడం జరుగుతుందని



తెలిపారు. ఈకార్యక్రమంలో కూటమి సభ్యులు, గ్రామస్తులు,చెట్లయాజమాని తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిటిసి గంగాధర

**అక్షర విజేత డి హిరేహల్**



డి హి రే హల్ మండల పరిధిలోని మురడి గ్రామం నందు అనారోగ్యం కారణంగా హెచ్ తిమ్మప్ప మరణించడంతో విషయం తెలుసుకున్న మురడి ఎంపీటీసీ గంగాధర మృతుని పార్థవదేహానికి పూలమాలవేసి మృతుని కుటుంబాన్ని పరామర్శించే ఆ కుటుంబానికి 5000 రూపాయలు సహాయం అందించారు. అనంతర మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ప్లాస్టిక్ భూతం చేతచిక్కిన పచ్చని పల్లెలు

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం పట్టణంలోని ఆదివారం కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథక విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ ఆరవ ఆదివారం ఈ కార్యక్రమంలో భాగంగా దత్తత గ్రామం కొంతానపల్లి నందు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను సేకరించే కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ జి కోదండరాములు మాట్లాడుతూ ఆదివారం పచ్చని పల్లెలను ప్లాస్టిక్ భూతం పట్టుకొని పీడిస్తున్నదని , గ్రామాల్లో వీధులు చాలా వరకు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలతో కనిపిస్తున్నాయని చాలా బాధాకరమని, తెలిపారు నిర్లక్ష్యం మన సోమరితనం ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను గృహాల్లో చెత్త కుండీలు ఏర్పాటు చేసుకొని వాటిని అందులో వేయడం అలవాటుగా చేసుకోవాలి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని వీధులన్నీ తిరిగి ప్లాస్టిక్ ని సేకరించి గ్రామాల్లో పారిశుద్ధ కార్మికులు తిప్పే స్వామికి అందించారు ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి నారాయణ పుర ప్రజలను ఉద్దేశించి ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ వేసి వీధులను అపరిశుభ్రం చేస్తే గ్రామం రోగాలకు నిలయం అవుతుందని కాబట్టి ప్రజలు పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వాలంటీర్లు ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం అంటూ గట్టిగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ఊరి ప్రజలు హనుమంతప్ప , రమేష్, మల్లేష్ ,ఆటో అనిల్ , వడికప్ప యన్.టి.ఆర్. లు సంఘీభావం తెలిపారు. ఊరి సర్పంచ్ విశ్వనాథరెడ్డి ఫోన్ ద్వారా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లకు వాలంటీర్లకు సంతోషం అన్నారు





# క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో 500 మందికి వరద బాధితులకు ఆర్థిక సాయం

**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం, పేదరిక నిర్మూలనకు కృషి చేయాలి.క్రీస్తు సంఘం ఇవాంజెలిస్ట్ నల్లమోతు విజయ రావు(చంటి), అన్నారు, తెదేపా వందరోజుల పాలన సందర్భంగా ఇబ్రహీంపట్నం ప్రసాద్ నగర్ క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో 500 మందికి బియ్యం దుస్తులు,నగదు పంపిణీ,పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఇబ్రహీంపట్నం ప్రసాద్ నగర్ క్రీస్తు సంఘం ఇవాంజి లిస్ట్ నల్లమోతు విజయ రావు (చంటి) అన్నారు. తెలుగుదేశం పార్టీ వంద రోజుల సుపరిపాలన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ల అభిమానం సాక్షిగా ఆదివారం ప్రసాద్ నగర్ క్రీస్తు మందిరం నందు 500 మంది పేదలకు 25 కిలోల బియ్యం, ప్యాంటు షర్టు, చీరే, 500 నగదు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల వచ్చిన వరద బాధితులను క్రీస్తు సంఘం ఆదుకుందని గుర్తు చేశారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు. శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రజలకు అండదండలుగా ఉంటున్నారని అన్నారు. కార్యక్రమంలో నల్లమోతు సువర్ణ ప్రసాద్, నల్లమోతు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



# వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ ఆగాలి - న్యూఢిల్లీలో బి.ఎస్.ఎస్!

**అక్షర విజేత న్యూ ఢిల్లీ:**

విశాఖపట్నంలోని బంగాళాఖాతం తీరానగల వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆలోచనలను మినిస్ట్రీ ఆఫ్ హెవీ ఇండస్ట్రీస్,న్యూఢిల్లీ వారు తక్షణమే విరమించుకోవాలని ఢిల్లీలో గల కేంద్రమంత్రి హెచ్ డి కుమారస్వామి మరియు వారి బృందానికి ప్రత్యేకంగా విన్నవించింది. బి.ఎస్.ఎస్ చీఫ్ హైకోర్టు న్యాయవాది కాకర్ల చంద్రశేఖర్,నేషనల్ కో కన్వీనర్ అడ్వకేట్ సునీల్ కుమార్, బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అమరేష్ లు స్టీల్ ప్లాంట్ అథారిటీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్లాంటు ఉత్పత్తిని తక్షణమే పది మిలియన్ టన్నుల కెపాసిటీగా మారిస్తే, వైజాగ్ స్టీల్ ప్లాంటు లాభాల్లో వచ్చే అవకాశం మెండుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. వేలాది మంది రైతుల పంట పొలాలు ఈ వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసమే త్యాగం చేశారన్నారు. ఉత్తరాంధ్రకు వాణిజ్య రాజధానిగా,ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా మరింత బలపడాలన్నా, కేంద్రం తక్షణమే జోక్యం చేసుకొని వైజాగ్ స్టీల్ ప్లాంట్లో ఉత్పత్తి శాతాన్ని 100 శాతానికి చేర్చితే, ఖచ్చితంగా విశాఖ స్టీల్ ప్లాంటు లాభాల బాటలో నడుస్తుందని వారు కేంద్ర బృందాలని అభ్యర్థించడం జరిగింది.





# సిరిమాను చెట్టు గుర్తింపు

**అక్షర విజేత : విజయనగరం ప్రతినిధి :**

ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉత్సవాలలో వినియోగించు వృక్షన్ని పట్టణ శివారు పెదతాడివాడ గ్రామంలో ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు గుర్తించారు.ఈమేరకు దేవస్థానం ఆధ్వర్యంలో ఇఓ.డివివి.ప్రసాదరావు పర్యవేక్షణలో వేదపండితులు తాతా రాజేష్ శర్మ, సాయికిరణ్ శర్మ లు అర్చకులు ఆ వృక్షానికి పసుపు కుంకుమార్చనలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ వృక్షానికి నూతన వస్త్రాలు కట్టారు. ఈకార్యక్రమంలో జనసేన ఎంఎల్ఏ లోకం మాధవి తోపాటు గ్రామస్తులు పూజలు నిర్వహించి ప్రదక్షిణలు చేసారు.ఈనెల 28న దానిని అధికారికంగా , శాస్త్రోక్తంగా పూజలు జరిపి అదేరోజున విజయనగరం తీసుకువచ్చి సిరిమాను గా మలచడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో కూటమి సభ్యులు, గ్రామస్తులు,చెట్లయాజమాని తదితరులు పాల్గొన్నారు.సిరిమాను చెట్టు గుర్తింపు అక్షర విజేత : విజయనగరం ప్రతినిధి :ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉత్సవాలలో వినియోగించు వృక్షన్ని పట్టణ శివారు పెదతాడివాడ గ్రామంలో ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు గుర్తించారు.ఈమేరకు దేవస్థానం ఆధ్వర్యంలో ఇఓ.డివివి.ప్రసాదరావు పర్యవేక్షణలో వేదపండితులు తాతా రాజేష్ శర్మ, సాయికిరణ్ శర్మ లు అర్చకులు ఆ వృక్షానికి పసుపు కుంకుమార్చనలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ వృక్షానికి నూతన వస్త్రాలు కట్టారు. ఈకార్యక్రమంలో జనసేన ఎంఎల్ఏ లోకం మాధవి తోపాటు గ్రామస్తులు పూజలు నిర్వహించి ప్రదక్షిణలు చేసారు.ఈనెల 28న దానిని అధికారికంగా , శాస్త్రోక్తంగా పూజలు జరిపి అదేరోజున విజయనగరం తీసుకువచ్చి సిరిమాను గా మలచడం జరుగుతుందని



తెలిపారు.ఈకార్యక్రమంలో కూటమి సభ్యులు, గ్రామస్తులు,చెట్లయాజమాని తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిటిసి గంగాధర

**అక్షర విజేత డి హిరేహల్**



డి హి రే హల్ మండల పరిధిలోని మురడి గ్రామం నందు అనారోగ్యం కారణంగా హెచ్ తిమ్మప్ప మరణించడంతో విషయం తెలుసుకున్న మురడి ఎంపీటీసీ గంగాధర మృతుని పార్థవదేహానికి పూలమాలవేసి మృతుని కుటుంబాన్ని పరామర్శించే ఆ కుటుంబానికి 5000 రూపాయలు సహాయం అందించారు. అనంతర మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ప్లాస్టిక్ భూతం చేతచిక్కిన పచ్చని పల్లెలు

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం పట్టణంలోని ఆదివారం కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథక విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ ఆరవ ఆదివారం ఈ కార్యక్రమంలో భాగంగా దత్తత గ్రామం కొంతానపల్లి నందు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను సేకరించే కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ జి కోదండరాములు మాట్లాడుతూ ఆదివారం పచ్చని పల్లెలను ప్లాస్టిక్ భూతం పట్టుకొని పీడిస్తున్నదని , గ్రామాల్లో వీధులు చాలా వరకు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలతో కనిపిస్తున్నాయని చాలా బాధాకరమని, తెలిపారు నిర్లక్ష్యం మన సోమరితనం ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను గృహాల్లో చెత్త కుండీలు ఏర్పాటు చేసుకొని వాటిని అందులో వేయడం అలవాటుగా చేసుకోవాలి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని వీధులన్నీ తిరిగి ప్లాస్టిక్ ని సేకరించి గ్రామాల్లో పారిశుద్ధ కార్మికులు తిప్పే స్వామికి అందించారు ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి నారాయణ పుర ప్రజలను ఉద్దేశించి ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ వేసి వీధులను అపరిశుభ్రం చేస్తే గ్రామం రోగాలకు నిలయం అవుతుందని కాబట్టి ప్రజలు పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వాలంటీర్లు ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం అంటూ గట్టిగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ఊరి ప్రజలు హనుమంతప్ప , రమేష్, మల్లేష్ ,ఆటో అనిల్ , వడికప్ప యన్.టి.ఆర్. లు సంఘీభావం తెలిపారు. ఊరి సర్పంచ్ విశ్వనాథరెడ్డి ఫోన్ ద్వారా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లకు వాలంటీర్లకు సంతోషం అన్నారు



